అక్కమహాదేవియవరి రచిత “యోగాంగ త్రివిధి”

విశ్వగురు, వైరాగ్యనిధి, జగజ్యోతి,

జగన్మాత, మహర్షి, పరమహంస,

వీరవైరాగిణి, అక్కమహాదేవి,

మహాదేవి అక్క

శ్రీ మహామహిమనె | సోమశేఖర గురువె
కామితద ఫలవ కొడు కండా | ఎన్న హృ-
ద్ధామదొళునింతు మరె కండా || 1 ||

ఓ మహా మహిమాన్వితుడా! ఓ సోమశేఖర గురుదేవా,
కోరుకున్న ఫలాన్ని ప్రసాదించు, చూడు!
నా హృదయమనే నివాసంలో నిలిచి నన్ను రక్షించు, చూడు! || 1 ||

మొదలు మాడువె నాను | సదమల గురువిన
మృదుపాదగళను బలగొండు | తత్వద
చదుర పదగళను ముదదింద || 2 ||

సమస్తంకంటే ముందుగా నేను పరిశుద్ధుడైనగురుదేవుని
మృదువైన పాదాలకు ప్రదక్షిణ చేసి,
సంతోషంతో తత్త్వజ్ఞానంతోకూడిన నేర్పరైన పద్యాలను గానం చేస్తాను || 2 ||

జీవ - పరమర భేద | భావవనరివొడె
ఆవావ ముఖదొళిరువుదు | యెన్నయ
భావక్కె బందుదనొరెవె || 3 ||

జీవాత్మ మరియు పరమాత్మల మధ్య ఉన్న భేద భావాన్ని తెలుసుకోవడానికి,

అది ఏ ఏ రూపాల్లోఉందో,

నా భావనకు/అనుభవానికి వచ్చినంతవరకు వివరిస్తాను || 3 ||

ಶರಣರ ನೆಲೆಗಳನರಿವಡೆನ್ನ ಅಳವೆ

ಹರಿಯಜ ಸುರರಿಗಳವಲ್ಲ | ವೆಂದೆನ-

ಲೊರೆವೆ ನಾನವರ ಕೃಪೆಯಿಂದ || 4 ||

శివశరణుల స్థాయిని(మహిమను) తెలుసుకోవడం నా తరమా?

అది హరి (విష్ణువు), అజుడు (బ్రహ్మ), దేవతల వల్లనే కాదని అంటుండగా,

నేను కేవలం వారి కృపచేతనే దీనిని వివరిస్తున్నాను || 4 ||

ಎಲ್ಲ ದೇವರ ದೇವ | ವಲ್ಲಭನೆ ಗುರು ಚೆನ್ನ

ಮಲ್ಲಿಕಾರ್ಜುನನೆನ್ನ ಮನದೊಳು | ಇರು ಕಂಡಾ

ಬಲ್ಲಂತೆ ನಿಮ್ಮ ಸ್ತುತಿಸುವೆನು|| 5 ||

సకల దేవుళ్లకు దేవుడా! ప్రియమైనస్వామీ! ఓ గురు చెన్నమల్లికార్జునా

నా మనస్సులో నిలిచివుండు, చూడు!

నాకు తెలిసినంతవరకు నిన్ను స్తుతిస్తాను|| 5 ||

ಆರು ಭೂತಂ ಗಳಲ್ಲಿ | ಆರು ತತ್ವಂಗಳಲ್ಲಿ

ಪೂರೈಸಿಯಿರ್ಪ ಘನವನ್ನು | ಮನದಲ್ಲಿ

ಆರೈದು ತಿಳಿದಡವ ಮುಕ್ತ || 6 ||

ఆరు మహాభూతాలలోనూ, ఆరు తత్త్వాలలోనూ

పరిపూర్ణమైఉన్న పరమాత్మను తన మనస్సులోనే

అన్వేషించి తెలుసుకున్నవాడే ముక్తుడు(జీవన్ముక్తుడు). || 6 ||

మాఘమాసవు పోగి | మేగే బందితు చైత్ర
బేగ మామరను తళిరితు | అద కండు
కూగి కరెదిత్తుకళకంలో || 7 ||

మాఘమాసము వెళ్ళిపోయి చైత్రమాసము వచ్చింది,
త్వరగానే మామిడిచెట్టుచిగురించింది; అది చూసి
మధుర స్వరం గల కోకిల కుహూకుహూ అని పిలిచింది. || 7 ||

ఆకాశదొళగణ | జోడికెయ ప్రభె బందు
లోకంగళొళగె ముసుకలు | అద కండు
ఏకాంగియాడడవ యోగి || 8 ||

చిదాకాశం లోపలి నుండి యుగళ (జంట) కాంతి వచ్చి
సమస్త లోకాలనూ కప్పివేసినప్పుడు; దానిని చూసి
తాను ఏకాంగియై(పరమాత్మలో ఐక్యమై) మిగిలినవాడే యోగి. || 8 ||

ఒంబత్తువెజ్జద | తుంబిద కొడనొళు
సంభ్రమద ముత్తుఇరుతిహుదు | అదరనువ
నంబి కండవనె కడు జాణ || 9 ||

తొమ్మిది రంధ్రాలు ఉన్న నిండిన ఘటం (శరీరం) లోపల
వైభవపూర్వకమైనముత్యం (ఆత్మ) ఉన్నది; దాని రహస్యాన్ని
నమ్మి తెలుసుకున్నవాడే గొప్ప జ్ఞాని || 9 ||

అష్టదళకమలద | బట్టబయలొళగొందు
ముట్టబారద ఘనవిహుదు | మనదొళగె
దృష్టియిట్టవనెకడుజాణ || 10 ||

అష్టదళకమలం (హృదయ చక్రం) యొక్క విశాల శూన్యంలో
ఎవరూ తాకలేని పరమ తత్త్వం ఉన్నది; తన మనస్సులోనే
దానిపై దృష్టి నిలిపినవాడే మహా జ్ఞాని || 10 ||

కోడగనొడగూడి | యాడువ నరి నాయి
గీడాద మనెయ మురిదిహెను | మత్తొందు
గూడినొళు నాను మెలెదిహెను || 11 ||

కోతితో కలిసి ఆడుకునే నక్క, కుక్కల వలలో చిక్కుకున్న
ఇంటిని (శరీరాన్ని) నేను విరిచివేసాను; మరొక
ఉన్నత నివాసంలో (ఆత్మస్థితిలో) నేను శోభిల్లుతున్నాను|| 11 ||

ఒడహుట్టిదైవర| ఒడనె శిరగాళనరిదు
మడదియ కరవ హిడిదిహెను | ముందణ
నడుబట్టెయొళగెనడెదిహెను || 12 ||

తోబుట్టువులైనఐదుగురి (పంచేంద్రియాల) శిరస్సులను వెంటనే నరికివేసి,
భార్య (సుజ్ఞానం/బుద్ధి) చేయి పట్టుకున్నానుముందున్న
ముఖ్యమైన(మధ్యమ) మార్గంలో నడిచాను. || 12 ||

నుడియబారదు హణ్ణు| కడెయొళగిరలాగి
మడది తానొర్వళద కండు గ్రహిసల్కె |
నుడియొళగాగి మెరెయిత్తు|| 13 ||

నోటితో చెప్ప శక్యం కాని ఫలం చివర్లో ప్రత్యక్షం కాగా,
భార్య (బుద్ధి) ఒక్కతే దానిని చూసి గ్రహించగా;
అది అనుభవ వేద్యమైనశబ్దంలో (నాదంలో) శోభిల్లింది. || 13 ||

కంగళ నోటది | కరగి తెన్నయ మనవు
తింగళ సూడిదభవనె | నీనీగ
హింగదలెనగె దయవాగో || 14 ||

నీ కంటి చూపుతో నా మనస్సు కరిగిపోయింది,
చంద్రుడిని శిరస్సున ధరించిన అజన్ముడా!
ఇకపై నన్ను వదలకుండా నాపై దయ చూపించు. || 14 ||

నూరెంటు మణిగళ | మూరు భాగవ మాడి
మూరు పురుషరిగె అళవడిసి | మూవరను
సేరి నానళిదు బయలాదె || 15 ||

నూరు ఎనిమిది (108) పూసలను మూడు భాగాలుగా చేసి,
ముగ్గురుపురుషులకు (త్రిగుణాలకు/త్రిమూర్తులకు) అప్పగించి; ఆ ముగ్గురిలో
ఐక్యమైనేను నశించి, పరమ శూన్యంలో (బ్రహ్మంలో) లీనమయ్యాను. || 15 ||

ఒందు రత్నవు తాను | ముందె ఈరారాగి
కుందదైవత్తుతెరనాద | రత్నవుదు
సందితు ఎన్న మనదొళు || 16 ||

ఆ ఒకే రత్నం ముందుకు సాగుతూ పన్నెండుగా మారి,
తగ్గకుండా యాభై రకాలుగా రూపాంతరం చెందింది;
ఆ రత్నం నా మనస్సులో లభించి సమకూరింది. || 16 ||

ఊరొళగె ఆడువ | మారియ హిడితండు
భారికోళవనళవడిసి | ఆ పుర
మారిదెను ఒప్ప చదురంగె || 17 ||

పూరు (శరీరం) లో అలజడి చేసే మారిని (అవిద్య/మాయను) పట్టుకొచ్చి
పెద్ద సంకెళ్ళు వేసి బంధించి; ఆ నగరాన్ని
ఒక నేర్పరియైనజ్ఞానికిఅమ్మేశాను. || 17 ||

ಕೋಟಿ ರವಿಶಶಿಗಳಿಗೆ | ಮೀಟಿದ ಪ್ರಭೆ ಬಂದು
ನಾಟಿತ್ತುಎನ್ನ ಮನದೊಳಗೆ | ಅದ ಕಂಡು
ದಾಟಿದೆನು ಭವದ ಕುಣಿಗಳನು || 18 ||

కోటి సూర్యచంద్రుల ప్రకాశాన్ని మించిన దివ్యమైనకాంతి వచ్చి
నా మనస్సులో నాటుకుంది; దానిని చూసి
సంసారమనే గోతులను దాటివేశాను. || 18 ||

ಅಂಬರದೊಳಗಣ | ತುಂಬಿದ ಕೊಡನುಕ್ಕಿ
ಕುಂಭಿನಿಯ ಮೇಲೆ ಸುರಿಯಲು | ಮಾನವರು
ಸಾಂಬಲೋಕ ತೈೆರಳಿದರು || 19 ||

ఆకాశంలో (సహస్రారంలో) నిండిన కుంభం ఉప్పొంగి
భూమి (మూలాధార/శరీరం) మీద ప్రవహించగా; మానవులు
సాంబశివుని లోకానికి (మోక్షానికి) పయనమయ్యారు. || 19 ||

ಮೊರೆವ ನಾದವ ಕೇಳಿ | ಉರಿವ ಜ್ಯೋತಿಯ ನೋಡಿ
ಸುರಿವಮೃತವನು ಸವಿದುಂಡು | ಕಾರಣ
ತೊರೆದನೋ ಜನನ ಮರಣಗಳು || 20 ||

మోగుతున్న నాదాన్ని విని, వెలుగుతున్న జ్యోతిని చూసి,
ప్రవహిస్తున్నఅమృతాన్ని ఆస్వాదించి తాగిన కారణంచేత;
అతడు జనన మరణాలను త్యజించివేశాడు. || 20 ||

అష్టదిక్కలి శక్తి | అష్టరుద్రరు మూర్తి
అష్టదిక్పాలారాదిగళ| నడువిర్ద
కట్టాణిముత్త బరసెళెదె || 21 ||

ఎనిమిది దిక్కులందూ శక్తులు, ఎనిమిది మంది రుద్రులు స్వరూపాలుగా ఉన్నారూ;
అష్టదిక్పాలకులు మొదలైన వారి మధ్య ఉన్న
శ్రేష్ఠమైనముత్యాన్ని నా వైపునకు ఈడ్చుకున్నాను. || 21 ||

ఒంబత్తువెజ్జద | ఇంబుగళ బలివుత్త
తుంబి సుషుమ్నెయొళు ఘనవ | నోడల్కె
కుంభదొళమృత సురియిత్తు|| 22 ||

తొమ్మిది రంధ్రాల (ద్వారాల) స్థానాలనునియంత్రిస్తూ
సుషుమ్నా నాడిలో నింపి ఆ పరమ తత్త్వాన్నిదర్శించగా,
కుంభం (శిరస్సు/ఘటం) నుండి అమృత ధార కురిసింది. || 22 ||

ఆరు ముఖద ముత్తు| నీరొళగిరిసల్కె
నీరళిదు ముత్తుఉళియితు | ఆ ముత్త
సేరిసిదేన్నెన్న ఉరదల్లి || 23 ||

ఆరు ముఖాలు గల ముత్యాన్ని నీటిలో ఉంచగా,
నీరు ఇంకిపోయి ముత్యం మాత్రమే మిగిలింది; ఆ ముత్యాన్ని
నేను నా హృదయంలో చేర్చుకున్నాను. || 23 ||

ಉಪ್ಪರ ಗುಡಿ ಮೇಲೆ ಸರ್ಪನು ಹೆಡೆಯೆತ್ತಿ
ಎಪ್ಪತ್ತುಪುರವನಗಿದುಂಡು | ದಣಿಯದೆ
ಕಪ್ಪೆಯ ಶಿರವ ಮುರಿಯಿತ್ತು|| 24 ||

ఎత్తైన మేడ (సహస్రారం) పైన సర్పం (కుండలిని) పడగ విప్పింది;
డెబ్బై నగరాలను (నాడులను/పాశాలను) నమలి తినేసి, బడలిక లేకుండా
కప్ప యొక్క తలను విరిచివేసింది. || 24 ||

ಹಿತ್ತಲ ಬಾಗಿಲ ತೆರೆದು ಸತ್ತಾತನ ಎಚ್ಚರಿಸಿ
ಹೆತ್ತಮ್ಮನ ಕರೆವ ಪಿಡಿಯಲ್ಕೆ | ಅವಳೀಗ
ಇತ್ತಳೆ ತನ್ನ ಪದಕವ || 25 ||

వెనుక తలుపు తెరిచి, చనిపోయినట్లున్నవానిని మేల్కొలిపి,
కన్నతల్లిని పిలిచి పట్టుకోబోగా ఆమె ఇప్పుడు
న పతకాన్ని (హారాన్ని) నాకిచ్చింది. || 25 ||

ಕೋಣನ ಕೊಂಬಿನ ಮೇಲೆ | ಮಾಣದೆಲೆ ಕಪಿಯೇರಿ
ಜಾಣೆಯ ಮನೆಯೊಳಹೊಗಲು | ಅವಳೆದ್ದು
ಕೋಣನ ಕಾಲ ಮುರಿದಿಹಳು || 26 ||

దున్నపోతు కొమ్ముల పైన మానక కోతి ఎక్కి,
చతురురాలైన స్త్రీ ఇంటిలోకి ప్రవేశించగా; ఆమె లేచి
దున్నపోతు కాలు విరిచేసింది. || 26 ||

ಹೇಮಕೂಟದ ತುದಿಗೆ | ಆ ಮಹಾಗಜವೇರಿ
ಸೋಮನ ಕಳೆಯ ಸವಿದುಂಡು | ಮದವೇರಿ
ಕಾಮನ ಪಿಡಿದು ಬಡಿಯಿತ್ತು|| 27 ||

హేమకూట పర్వత శిఖరంపై ఆ మహాగజం (మనస్సు అనే ఏనుగు) ఎక్కి,
చంద్రకళను (అమృతాన్ని) ఆస్వాదించి, మదమెక్కి
మన్మథుడిని పట్టుకుని తొక్కివేసింది. || 27 ||

పశ್ಚిమద కొళదల్లి అచ్చ తావరెయరళి
నిశ్చళద గంధవెసెయల్కె | అద కండు
సచ్చిత్త భ్రమరవెరగిత్తు|| 28 ||

పశ్చిమ దిశలో ఉన్న సరస్సులో స్వచ్ఛమైన తామర వికసించి,
నిశ్చలమైన సుగంధం వెదజల్లగా; దానిని చూసి
సచ్చిత్తమనే తుమ్మెద దానిపై వాలింది. || 28 ||

నవపురదొళొందు | నవరత్న బెలెయాగె
నవనారియరు అద కండు | కొళలాగి
భవసూత్ర హరిదు బయలాదె || 29 ||

తొమ్మిది ద్వారాల పురంలో ఒక నవరత్నం అమూల్యమైనప్పుడు
తొమ్మిది మంది స్త్రీలు దానిని చూసి కొనుగోలు చేయగా;
సంసార సూత్రం తెగిపోయి నేను శూన్యంలో (బ్రహ్మంలో) విలీనమయ్యాను. || 29 ||

బెట్టద మేల్గిచ్చు | సుట్టిత్తు కాననవ
అష్టమృగజాతియళిదవు | అద కండు
బట్టబయలొళగె మెలెదెను || 30 ||

కొండపై ఉన్న కార్చిచ్చు అడవిని కాల్చివేసింది,
ఎనిమిది రకాల మృగజాతులు (అష్టవికారాలు/పాశాలు) నశించిపోయాయి; అది చూసి
విశాలమైన శూన్యాకాశంలో నేను శోభిల్లెను. || 30 ||

కొండక్కె బీళ్వంత | లండస్త్రీయళు తాను
దండెయ కుణికె సడిలిసలు | కొండద
కెండదొళగాగి ముళుగిదళు || 31 ||

గుండంలో పడిపోయే దుష్ట(కపట) స్త్రీ తాను స్వయంగా
గట్టుమీదఉరితాడును వదులుచేసుకోగా; గుండంలోని
మండే నిప్పులలో పూర్తిగా మునిగిపోయింది. || 31 ||

కుండలియ సర్పన | తుండ మేలకె నెగెయె
మండలవు మూరు బెళగాగి | ఉరియువ-
ఖండజ్యోతియొళు బయలాదె || 32 ||

కుండలిని అనే పాము శిరస్సు పైకి లేవగా,
మూడు మండలాలు (సూర్య, చంద్ర, అగ్ని మండలాలు) ప్రకాశించి; వెలుగుతున్న
అఖండ జ్యోతిలో నేను పరమ శూన్యమై(బ్రహ్మంలో లీనమై)పోయాను. || 32 ||

అష్టావరణదహణ్ణు బట్టబయలొళగిరలు
అష్టాంగయోగవనుమాడి | బళలు వరు
దృష్టియొళగిరువుదను మరెతు || 33 ||

అష్టావరణములనేఫలం విశాలమైనశూన్యాకాశంలో ప్రస్ఫుటంగా ఉండగా,
తమ దృష్టి ముందే ఉన్న సత్యాన్ని మరిచిపోయి;
అష్టాంగయోగంచేసి జనులు వ్యర్థంగా అలసిపోతారు. || 33 ||

నెల నిల్ల తోటదలి | ఎలెయిల్లను గిడ
ఫలవిల్ల హణ్ణుకెడెదరలు | అద కండు
మెలలిల్ల హోగి సవిదిహెను || 34 ||

నేల లేని తోటలో, ఆకు లేని చెట్టుమొలిచి,
విత్తనం/గింజ లేని పండు కిందపడి పగలగా; దానిని చూసి
ఏ మాత్రం నమలకుండానే వెళ్లి దాని రసాన్ని ఆస్వాదించాను. || 34 ||

సప్తసాగర బత్తి | హత్తుహంసెయు సత్తు
ముత్తుమాణికవు తలెదోరె | అదకండు
సత్తవను ఎద్దుకుణిద || 35 ||

ఏడు సముద్రాలు ఇంకిపోయి, పది హంసలు చనిపోయి,
ముత్యం, మాణిక్యం ప్రత్యక్షం కాగా; దానిని చూసి
చనిపోయినవాడు (అజ్ఞాని) లేచి నాట్యం చేశాడు. || 35 ||

హత్తుసాగరదల్లి | మత్తె స్నానవ మాడి
మత్తొందు తెరద ఉణిసుగళ | నానుండు
కత్తెలెయళిదు బెళగాదె || 36 ||

పది సముద్రాలలో మళ్లీ స్నానం చేసి,
మరొక దివ్యమైనఆహారాన్ని నేను భుజించి;
అజ్ఞానమనేచీకటిని తొలగించుకుని జ్ఞానప్రకాశాన్నిపొందాను. || 36 ||

కర్త శ్రీగురురాయ | ముత్తిన్ కవచవ
అర్తియిందేనెగె అళవడిసె | అదరింద
కిత్తెను మాయాబెలెగళను || 37 ||

జగత్కర్తయైనశ్రీ గురుదేవుడు ముత్యాల కవచాన్ని
ప్రేమతో నాకు తొడిగించగా; దాని ప్రభావంతో
మాయాజాలాలన్నింటినీ పెకిలించి వేశాను. || 37 ||

ನಡೆವೆ ಲಿಂಗದ ಕೂಡೆ | ನುಡಿವೆ ಲಿಂಗದ ಕೂಡೆ
ಎಡವಿಡದೆ ಬರ್ಪ ವಿಷಯಾದಿ | ಭೋಗವ
ನೂಡುವೆ ಲಿಂಗಮುಖಗಳ್ಗೆ || 38 ||

లింగంతోనే నడుస్తాను లింగంతోనే మాట్లాడుతాను
నిరంతరం ఎదురయ్యే విషయ భోగాలను
ఇష్టలింగముఖములకు అర్పిస్తాను(నైవేద్యం చేస్తాను). || 38 ||

ಒಂಬತ್ತುಚೌಕದ | ಉಂಬುಡುವ ಮನೆಯನ್ನು
ನಂಬದಲೆ ಕಡೆಗೆ ತೊಡಗಿಸಿ | ಮುಂದಣ
ಸಂಭ್ರಮಧಾಮನೆಗೆ ನಡೆದೆನು || 39 ||

తొమ్మిది గదులు (ద్వారాలు) ఉన్న అనుభవించే ఇల్లును(శరీరాన్ని)
నమ్మకుండా అంతానికి మళ్లించి; ముందున్న
పరమ వైభవమైనధామమునకు (మోక్షమునకు) పయనమయ్యాను. || 39 ||

ಗುರುವೆ ನನ್ನಯ ಕಾಯ | ಹರನೆನ್ನಯ ಮನವು
ಪರಮ ಜಂಗಮವೆ ಅನುಭಾವ | ಮುಖವೆನ್ನ
ಇರವೆಲ್ಲ ಲಿಂಗಮಯವೆಂಬೆ || 40 ||

గురువే నా దేహము, హరుడే నా మనస్సు,
పరమ జంగముడే నా అనుభవ జ్ఞానము
నా ఉనికి అంతా లింగమయమని అంటున్నాను. || 40 ||

వుట్ట సీరెయ సీళి | తొట్ట తొడిగెయ మురిదు
బిట్టిహెను నాను బిడుముడియ | ఎలె దేవ
కొట్టిహెన్న తనుమనవ || 41 ||

కట్టుకున్నచీరను చింపివేసి, ధరించిన నగలన్నీ తుంచివేసి,
నా జుట్టునువిప్పుకున్నాను; ఓ దేవా,
నా తనువునూ మనస్సునూ నీకే సమర్పించుకున్నాను. || 41 ||

షడచక్రదొళగణ | షడువిధ లింగక్కె
షడువిధేంద్రియవ | ముఖమాడి విషయగళ
షడుభక్తి యిందలూడుతిహెను || 42 ||

ఆరు చక్రాలలో ఉన్న ఆరు రకాల లింగములకు,
ఆరు రకాల జ్ఞానేంద్రియాలనుముఖాలుగా చేసి; విషయాలను
షడ్విధ భక్తి తో నైవేద్యంగా సమర్పిస్తున్నాను || 42 ||

ఆధారదొళగణ | ఆదియ లింగక్కె
మేదినియ ఘ్రాణముఖమాడి | గంధవను
మోదదింద కొడువ సద్భక్త || 43 ||

మూలాధార చక్రంలో ఉన్న ఆదిలింగానికి,
పృథ్వీ తత్త్వానికి చెందిన ఘ్రాణేంద్రియాన్ని (ముక్కును) ముఖంగా చేసి;
సద్భక్తుడునరకాలను/సుగంధాన్ని ఆనందంగా సమర్పిస్తాడు || 43 ||

ಆರೆಸಳ ಕಮಲದ | ಕರ್ತೃ ಗುರು ಲಿಂಗಕ್ಕೆ
ಸಾರಜಿಹ್ವೆಯನು ಮುಖಮಾಡಿ | ರಸಗಳ
ಪೂರೈಸಿಕೊಡುವ ನಿಜನಿಷ್ಠ|| 44 ||

ఆరు రేకుల పద్మం (స్వాధిష్ఠానం) యొక్క అధిపతియైనగురులింగానికి,
రసగ్రాహకమైననాలుకను ముఖంగా చేసి;
నిజమైననిష్ఠకల సాధకుడు సమస్త రసాలను సమర్పిస్తాడు || 44 ||

ಹತ್ತೆಸಳ ಕಮಲದ | ಕರ್ತೃಶಿವಲಿಂಗಕ್ಕೆ
ಮತ್ತೆ ನೇತ್ರಗಳ ಮುಖಮಾಡಿ | ರೂಪಿನ
ತುತ್ತುಗಳಕೊಡುವನವಧಾನಿ || 45 ||

పది రేకుల పద్మం (మణిపూరకం) యొక్క అధిపతియైనశివలింగానికి,
నేత్రాలను ముఖంగా చేసి;
అవధానియైనసాధకుడు రూపమనే కబళాలను (నైవేద్యాన్ని) అర్పిస్తాడు || 45 ||

ದ್ವಾದಶದಳ ಕಮಲದ | ಲಾದ ಚರಲಿಂಗಕೆ
ಸಾದರದಿ ತ್ವಕ್ಕ ಮುಖಮಾಡಿ | ಸ್ಪರುಶನದಿ
ಸ್ವಾದವನು ಕೊಡುವನನುಭಾವಿ || 46 ||

పన్నెండు రేకుల పద్మం (అనాహతం) లోని చరలింగానికి,
ఆదరంతో చర్మాన్ని (స్పర్శేంద్రియాన్ని) ముఖంగా చేసి;
అనుభావియైనసాధకుడు స్పర్శానందాన్ని నైవేద్యంగా ఇస్తాడు || 46 ||

ಷೋಡಶ ಕಮಲದ | ಲಾಡುವ ಲಿಂಗಕ್ಕೆ
ಗಾಢದಿಂ ಶ್ರೋತ್ರಮುಖಮಾಡಿ | ಶಬ್ದವನು
ನೀಡಿ ಕೊಡುತಿರ್ಪ ಪರಿಣಾಮಿ || 47 ||

పదహారు రేకుల పద్మం (విశుద్ధి) లో విహరించే ప్రసాదలింగానికి,
గాఢమైనభక్తి తో శ్రోత్రమును (చెవిని) ముఖంగా చేసి;
పరిణామం చెందిన పరమ సాధకుడు శబ్దమును అర్పిస్తుంటాడు || 47 ||

ద్విదళత్రికూటదలి | హుదుగిద మహలింగక్కె
సదమల హృదయముఖమాడి | తృప్తియను
ఒదగి కొడుతిహను సమరసను || 48 ||

ద్విధళ త్రికూటం (ఆజ్ఞాచక్రం) లో దాగివున్న మహాలింగానికి,
పరిశుద్ధమైనహృదయాన్నే (చిత్తాన్నే) ముఖంగా చేసి;
సమరస సాధకుడు పరమ తృప్తిని సమర్పిస్తుంటాడు || 48 ||

అంగదాశెయనళిదు | లింగదాశెయవుళిదు
సంగసుధెయనే నలిదుండు | తనుమనద
భంగవను హరిదు సుఖియాదె || 49 ||

శరీరాశను నశింపజేసి, కేవలం లింగాశను మాత్రమే మిగుల్చుకుని;
లింగసంగమమనే అమృతాన్ని ఆనందంగా ఆస్వాదించి; తనుమనాల
కష్టాలనుతొలగించుకుని సుఖినయ్యాను. || 49 ||

గురు నిమ్మ చరణవ | మరెయెను, మరెదడె
పరిభవద బాధె బరలయ్య | కడెయల్లి
దొరెయె నరకదొళు తుళియయ్య || 50 ||

ఓ గురుదేవా! నీ పాదాలను నేనెన్నడూ మరచిపోను; ఒకవేళ మరచిపోతే
నాకు అవమాన బాధలు కలగనియ్యి, స్వామీ!
చివరకు నన్ను నరకంలో తొక్కి పారేయ్యి, ప్రభూ! || 50 ||

నడెవల్లి నుడివల్లి | ఉడువల్లి ఉంబల్లి
బిడెనయ్య నిమ్మ చరణవను | ఈ ఛలవ
కడెముట్టిసెనెగె గురురాయ || 51 ||

నడిచేటప్పుడు, మాట్లాడేటప్పుడు దుస్తులుధరించేటప్పుడు, భుజించేటప్పుడు
ఓ ప్రభూ! నీ పాదాలను వదలను; ఈ పట్టుదలను
చివరివరకు నెరవేర్చు, గురురాజా! || 51 ||

ఘనగురువె నీయెన్న | మనదొళగిరు కండా
మనవ బిట్టినియ అగలిదరె | నిమగిన్ను
అనఘశివశరణరడియాణె || 52 ||

ఓ గొప్ప గురుదేవా! నా మనస్సులోనే నిలిచివుండు, చూడు!
నా మనస్సును విడిచి నా నుండి వేరైతే, ఇక నీకు
పాపరహితులైన శివశరణుల పాదాల ఆణై (ఒట్టు)! || 52 ||

ఆవావ భోగగళ | జీవభావది నాను
భావిసుత పిరిదు సవిదరె | నరకద
బావియొళగద్ది తెగెయయ్య || 53 ||

ఏ ఏ భోగాలను జీవభావంతో (అహంకారంతో) నేను
తలచి అమితంగా అనుభవిస్తే, నన్ను నరకమనే
నూతిలో ముంచి బయటకు తీయి, స్వామీ! || 53 ||

గురు కొట్ట భోగవను | గురువిగె నానిత్తు
గురుముఖదింద ఒదగిద | శేషవను
అరివింద ఉండు సుఖియాదె || 54 ||

గురువు ఇచ్చిన భోగాన్ని గురువుకే సమర్పించి,
గురుముఖం నుండి లభించిన శేషాన్ని (ప్రసాదాన్ని)
జ్ఞానంతోఅనుభవించి సుఖపడ్డాను || 54 ||

లింగవు బందెన్న | అంగదొళు నెలసలు
సంగదొళ్ జ్యోతిరూపాది కారణది
ఇంగిదవు ఎన్న భవభవవు || 55 ||

ఇష్టలింగం వచ్చి నా దేహంలో నిలవగా,
ఆ సంగమంలో జ్యోతిస్స్వరూపమైనకారణంచేత
నా జన్మజన్మాంతరాల సంసారాలు ఇంకిపోయాయి. || 55 ||

ఎల్ల భోగగళల్లి | పల్లవిసి ఇరుతిహరు
బల్లడె అవర పరి బేరె | శరణర
ఖుల్లమానవరు జరివరు || 56 ||

అన్ని భోగాలలోనూ వికసిస్తూ(అలమరచుకుని/అంటిపెట్టుకోకుండా) ఉంటారు,
తెలుసుకోగలిగితే వారి స్థితి వేరేగా ఉంటుంది; అటువంటి శరణులను
నీచ మనస్కులు నిందిస్తారు || 56 ||

బల్లవరె బల్లరు | ఎల్లరిగె తెలియదు
కల్లొళమినునియిరువంతె | ఇదరనువ
బల్లవరిగర్థ తెలియువుదు || 57 ||

తెలిసినవారికే తెలుస్తుంధి అందరికీ తెలియదు;
రాతిలో బంగారం ఉన్నట్లుగ్గాదీని రహస్యాన్ని
తెలుసుకున్నవారికే దీని అర్థం బోధపడుతుంది. || 57 ||

నానా జన్మగళల్లి | హీనళాగిరుతిరలు
నీనె బందెన్న | కైపిడిద కారణది
మౌనముద్రియొళోడవెలెదె || 58 ||

పలు జన్మలలో నేను హీన స్థితిలో ఉండగా,
నీవే వచ్చి నా చెయ్యి పట్టుకున్నకారణంచేత
మౌనముద్రలో (పరమ శాంతి స్థితిలో) ఐక్యమయ్యాను. || 58 ||

హిందణ భవవెల్ల | సందిహవిల్లిగె
ముందిన్ను నెగె భవవిల్ల | గురురాయ
హొందిదెను నిమ్మ చరణవ || 59 ||

గతించిన జన్మలన్నీ ఇక్కడితో ముగిసిపోయాయి,
ఇకముందు నాకు జన్మ అనేది లేదు; గురురాజా!
నీ పాదాలను ఆశ్రయించి పొందాను. || 59 ||

ఎన్న కాయవె గురు | ఎన్న ప్రాణవె లింగ
ఎన్నంతరాత్మా చరలింగ | వాగలు
ఇన్నుంటె ఎనగె తనుమనవు || 60 ||

నా దేహమే గురువు, నా ప్రాణమే లింగం,
నా అంతరాత్మయే చరలింగం (జంగమం) కాగా
ఇక నాకు వేరే తనువు, మనస్సు అంటూ ఉంటాయా? || 60 ||

నలె నల్లన సుఖవ | నెల్లరొళురుహువళె
బల్లవరదర తెరదొళు | నిజతృప్తి
సల్లీలెయింద ఘటిసువుదు || 61 ||

తన ప్రియునితో పొందిన సుఖాన్ని ఏ జాణయైనస్త్రీ అందరిముందూ చాటిచెబుతుందా?
జ్ఞానులకుకూడా అదే రీతిగా
ఆత్మానుభూతి (నిజతృప్తి) అనేది లీలగా, సహజంగానే సిద్ధించి అనుభవమవుతుంది. || 61 ||

చిన్న- బణ్ణగళంతె | రన్న దీప్తిగళంతె
భిన్నవిల్లదెలె బెరదిహరు | లింగదొళు
పన్నగధరన శరణరు || 62 ||

పసిడి-దాని వర్ణం లాగా, రత్నం-దాని కాంతి లాగా
ఏ విధమైనభేదం లేకుండా కలిసిపోయి ఉంటారు; లింగంలో
నాగభూషణుడైన పరమశివుని శరణులు. || 62 ||

నిమ్మ తొత్తిన్ తొత్తు| నిమ్మ భృత్యన్ భృత్యె
నిమ్మడియ నాను మరెవొక్కె | ఘనగురువె
నిమ్మ కృపెయింద సలహయ్య || 63 ||

నీ దాసికి దాసిగా, నీ సేవకునికి సేవకురాలిగా
నీ శ్రీచరణాలను నేను శరణుజొచ్చాను; ఓ పరమ గురుదేవా!
నీ కృపతో నన్ను కాపాడు, స్వామీ! || 63 ||

భక్   మనెయల్లి | తొత్తాగి ఇరిసెన్న
భక్తరుండుళింద వరశేష | వను కొంబ
నిత్యసుఖవెనెగె కొడు గురువె || 64 ||

శరణుల/భక్తుల ఇళ్లలో నన్ను దాసిగా ఉంచు,
వారు ఆరగించి మిగిల్చిన శ్రేష్ఠమైనమహాప్రసాదాన్ని స్వీకరించే
నిత్య సుఖాన్ని నాకు ప్రసాదించు, ఓ గురుదేవా! || 64 ||

ఎన్నవగుణగళ | నిన్ను నీ నోడదెలె
చెన్నమల్లేశ కృపెగెయ్ద కరుణది
ఎన్న భవబంధ పరియిత్తు|| 65 ||

నాలోని దుర్గుణాలనుఎంచకుండా నీవు కాపాడి,
ఓ చెన్నమల్లేశా, కృప చూపించిన ఆ కరుణతో
నా సంసార బంధాలన్నీ తెగిపోయాయి. || 65 ||

జయ నిత్యనిరూపనె | జయ సత్యసద్గురువె
జయభక్తరరస అఘహరనె | మద్గురువె
జయ ఎన్న మనద తవనిధియె || 66 ||

జయం నిత్య స్వరూపునికి! జయం సత్యసద్గురునికి
జయం భక్తులఏలినవానికి, పాపనాశనునికి! ఓ నా గురుదేవా!
జయం నా మనస్సులోని అక్షయ నిధికి! || 66 ||

గురు చెన్నల్లేశ | వరకృపారసవెన్న
శరీరవను తుంబి పొరసూసె | యదంరింద
బరెదిహెను బల్ల పరియలి || 67 ||

గురు చెన్నమల్లేశుని శ్రేష్ఠమైనకృపారసం నా
శరీరమంతా నిండి బయటకు పొంగిపొర్లగా; దాని ప్రభావంతోనే
నాకు తెలిసినంత మేరకు దీనిని వ్రాశాను. || 67 ||

యోగాంగత్రివిధియను | రాగదిం బరెదోదె
రోగభవబాధె పరియువుదు | లింగదొళు
సాగి భవదింద మెరెయువరు || 68 ||

ఈ యోగాంగ త్రిపది కావ్యాన్ని భక్తి రాగంతో వ్రాసి పఠిస్తే
రోగాలు, సంసార బాధలు తొలిగిపోతాయి; వారు ఇష్టలింగంలో
ఐక్యవైభవసాగరం దాటి శోభిల్లుతారు|| 68 ||